క్లుప్తంగా

'పీఎంఏవై' ఇళ్ల ప్రారంభోత్సవం



మడుగుపల్లిలో ఇళ్లను ప్రారంభిస్తున్న అధికారులు

పుట్లూరు: మండలంలోని మడుగుపల్లిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) – 2021–2022 కింద నిర్మించిన ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని గంగాధర్, జయలక్ష్మి, కాటమయ్య ఇళ్లను హౌసింగ్ అధికారి శ్రీమన్నారాయణ, తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ యోగానందరెడ్డి ప్రారంభించినట్లు హౌసింగ్ ఏఈ లోకేష్ తెలిపారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు మధుసూదన్ రాజు

యాడికి: మండల కేంద్రంలోని నంబర్– 3 ప్రాథమిక పాఠశాలలో మంగళవారం 114 మంది విద్యార్థులకు కంటి వైద్య నిపుణుడు మధుసూదన్‌రాజు కంటి పరీక్షలు చేశారు. వారిలో ఎనిమిది మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుశీల భాయి, ఉపాధ్యాయులు నబీరసూల్, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోండి




మాట్లాడుతున్న ఐసీటీ రాష్ట్ర అధ్యక్షుడు దినకర్ రెడ్డి

గుత్తి: సాంకేతిక నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఐటీసీ రాష్ట్ర అధ్యక్షుడు దినకర్‌రెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులకు సూచించారు. పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం సాంకేతిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజమైన ఇన్ఫోసిస్ కంపెనీ ఐసీటీ అకాడమీ సంస్థతో కలిసి ఎంప్లాయిబులిటీ అనే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగా గేట్స్ కాలేజీలో కూడా నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇస్తున్నామన్నారు. బీటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు ఇక నుంచి వెబ్ డెవలప్‌మెంట్ అప్లికేషన్స్‌పై శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఐసీటీ జిల్లా అధికారి ప్రవీణ్, ప్రాజెక్ట్ మేనేజర్ ప్రశాంత్, ట్రైనర్ రుద్రలక్ష్మీనాయుడు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తన్వీర్, ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్లు నమ్రత, లక్ష్మి పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం

గుంతకల్లు: ప్రతి విద్యార్థి రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శ్రీ శంకరనంద గిరి స్వామి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గోపాల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణనాయుడు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హక్కులతో పాటు బాధ్యతలు కూడా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ నటరాజ్, ఐక్యూ కో ఆర్డినేటర్ కే.రాకేష్, పర్యవేక్షుడు గురు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నాయకులు

గుత్తి: పట్టణంలోపాటు మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వర్కింగ్ జర్నలిస్టులు మంగళవారం తహసీల్దార్ ఓబులేసుకు వినతి పత్రం అందజేశారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మస్తాన్, శ్రీకరం గోవిందరాజులు, విశ్వనాథ్, బాచి, రమేష్, దుర్గా ప్రసాద్‌రెడ్డి, సులేమాన్, రఫి, శ్రీకరం నరేష్, ఆనంద్, ఖాదర్ తదితరులు మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా జర్నలిస్టులుగా పని చేస్తున్నా సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు. ఇంటి స్థలాలు మంజూరు చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టులు సురేంద్రబాబు, శ్రీనివాస బాబు, నాగరాజు, డాలీ, సుధీంద్రనాథ్, సునీల్, నిజామ్, రమేష్, రాజు, సురేష్, జలీల్, ఆదినారాయణ, మోహన్ బాబు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం

"2024–25 విద్యా సంవత్సరం నుంచి నూతన మెడికల్ కళాశాలలు నడపలేమని ఎన్ఎంసీకి సీఎం చంద్రబాబు లేఖ రాయడం దౌర్భాగ్యం. పేద, సామాన్య విద్యార్థులకు వైద్య విద్య అందకుండా చంద్రబాబు కుట్ర చేస్తున్నారన్నారు. ఈ ఏడాది ఐదు కళాశాలలు, వచ్చే ఏడాది మరో ఏడు కళాశాలలు ప్రారంభించేలా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. వాటిని నిర్వహించడం చేతకాక చంద్రబాబు కొత్త కళాశాలలను రద్దు చేసేందుకు యత్నించడం దారుణం. వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం.

–రాచేపల్లి సూర్యప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి, శింగనమల



పేద విద్యార్థులకు అన్యాయం

ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు రూ.లక్షల ఫీజులు చెల్లించి ప్రైవేటు కళాశాలల్లో వైద్య విద్యను అభ్యసించడం కష్టం. ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు పెంచి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి. ఇందుకు విరుద్ధంగా చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం కానుంది. ప్రభుత్వం వెంటనే తన ఆలోచనను విరమించుకోవడంతో పాటు రాజకీయాలకు అతీతంగా పేద విద్యార్థులకు మంచి జరిగేలా చూడాలి."

– పెద్దయ్య, సీపీఐ మండల కార్యదర్శి, పుట్లూరు



పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



గుత్తి డీజిల్‌షెడ్‌లో మొక్కలు నాటుతున్న సీనియర్ డీఎంఈ ప్రమోద్



బీకేఎస్‌లో మానవ హారం నిర్వహిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



తాడిపత్రి మండలం భోగసముద్రంలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

- వక్తల పిలుపు
- ఘనంగా 'స్వచ్ఛతా హీ సేవ'

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో మంగళవారం అధికారులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీధుల్లో చెత్తాచెదారం తొలగించడంతోపాటు డ్రైనేజీలు శుభ్రం చేశారు. అలాగే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

గుత్తి: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని గుత్తి డీజిల్‌షెడ్ సీనియర్ డీఎంఈ ప్రమోద్ పిలుపునిచ్చారు. డీజిల్‌షెడ్ ఆవరణలో మంగళవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా రైల్వే అధికారులు, కార్మికులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు.

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు శానిటేషన్ వర్కర్లతో కలిసి చీపురు పట్టి చెత్తాచెదారాన్ని తొలగించారు. అంతే కాకుండా డ్రైనేజీ కాలువలు శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు.

గుంతకల్లు రూరల్: ఇంటింటికీ మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదమని ఎంపీపీ బీవీ మాధవి, సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ సూచించారు. మంగళవారం మండలంలోని నెలగొండ గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీకాంత్ చౌదరి ఆధ్వర్యంలో గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

యల్లనూరు: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి గీత, ఏఎన్ఎంలు, మహిళ పోలీస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలవ్యాప్తంగా మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఎంఈఓ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుళరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఈఓఆర్డీ నాగేశ్వరశాస్త్రి, పంచాయితీ కార్యదర్శి లీలావతి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దవడుగూరు లో స్వచ్ఛత హీ సేవపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సునీత, మండల స్పెషలాఫీసర్ శ్రీదేవి, తహసీల్దార్ పుణ్యవతి, సర్పంచ్ పార్వతి, డాక్టర్ స్వాతిలక్ష్మి, ఎంఈఓ నవీద, ఈఓఆర్డీ దామోదరమ్మ, ఏఓ శ్రీవాణి, సీడీపీఓ ఉమా శంకరమ్మ, ఏపీఓ పోలేరయ్య, రాజారెడ్డి, ఓబిలేసు, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్: మండల వ్యాప్తంగా మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీఓ రంగారావు, ఈఓఆర్ జిలాన్, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, సర్పంచ్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

పామిడి: మండలంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు మంగళవారం ప్రారంభించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సర్కిల్ వరకూ ఈఓఆర్డీ బీవీ శశికళ ఆధ్వర్యంలో ఈఓ చంద్రశేఖర్ సారథ్యంలో పంచాయతీ సిబ్బంది ర్యాలీ చేపట్టారు. టీడీపీ నాయకులు, పంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని ఎంపీడీఓ విజయభాస్కర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రం గార్లదిన్నెలో పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ ఆర్డీ వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హీ సేవ'లో భాగస్వాములు కండి



ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఆర్ఎం విజయ్‌కుమార్

గుంతకల్లు: వచ్చే నెల 2వ తేదీ వరకూ జరిగే స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని డీఆర్ఎం విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఈ సందర్భంగా డీఆర్ఎం కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రైల్వే జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. రైల్వే పరిసర ప్రాంతాల్లో ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం సుధాకర్, సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డీసీఎం మనోజ్, రైల్వే హైస్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

20, 21న క్రీడా పోటీలు

పుట్లూరు: స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21వ తేదీల్లో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ ప్రేమ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక ఎమ్మార్సీలో పీడీలు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అండర్–14, అండర్–17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, యోగా, చెస్, బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు.

23లోపు ఈ-కేవైసీ చేయించుకోండి

శింగనమల: మండలంలోని రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఈ నెల 23 లోపు ఈ–కేవైసీ పూర్తి చేయించుకోవాలని ఏఓ ఆన్వేష్‌కుమార్ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలన్నారు. గడువులోగా పంట నమోదు, ఈ–కేవైసీ పూర్తి చేయించుకోవాలన్నారు.

జూదరుల అరెస్టు

పెద్దవడుగూరు: మండలంలోని చింతలచెరువులో మంగళవారం పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ చిన్నరెడ్డప్ప తెలిపారు. వారి నుంచి 2510 రూ. నగదు ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

తాడిపత్రి అర్బన్: స్థానిక పెన్షనర్ అసోసియేషన్ భవన్‌లో 18 మంది దివ్యాంగులకు మంగళవారం నూనె, పంచదార, కందిపప్పు మొదలైన నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను పంపిణీ చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు నర సింహులు, సత్యనారాయణ, అశ్వర్థరెడ్డి, ప్రసాద్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పుట్లూరు: మండల కేంద్రానికి చెందిన ప్రకాష్ అనే వ్యక్తి అనారోగ్యంతో 10 రోజుల క్రితం మృతి చెందాడు. మృతుడి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎంపీపీ రాఘవరెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని సర్పంచ్ ఓబులేసు చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు.

పామిడిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

పామిడి: పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్‌నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ నియోజకవర్గ కోశాధికారి అఖిల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ పామిడిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మించాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. అనంతరం ఆ సంఘం పురుష, మహిళా మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పురుష కమిటీకి అధ్యక్షుడిగా ఈశ్వర్, ఉపాధ్యక్షులుగా మనోజ్, తనీష్, ప్రధాన కార్యదర్శిగా గణేష్, సహాయ కార్యదర్శిగా శ్యామ్‌కుమార్, కోశాధికారిగా రాజ్ మనోజ్‌తో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులను, 33 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే మహిళా కమిటీ అధ్యక్షురాలిగా గంగ, ఉపాధ్యక్షులుగా ఎస్ సుభాని, సుప్రజ, జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా చందన, సహాయ కార్యదర్శులుగా మేఘన, పీ సుభాని, మైత్రితో పాటు 9 మంది కార్యవర్గ సభ్యులు, 24 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'పల్లవి స్కూల్‌ను సీజ్ చేయాలి'

గుంతకల్లు: ప్రభుత్వ అనుమతి లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్న పల్లవి స్కూల్‌ను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సత్యనారాయణపేటలోని పల్లవి స్కూల్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకీ, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు సురేంద్రలు మాట్లాడుతూ స్కూల్‌ను సీజ్ చేయకపోతే విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కసాపురం ఎస్ఐ నరేంద్ర అక్కడకు చేరుకుని వారికి సర్ధిచెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్ సమీర్, గిరి, చిన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లు: పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో వేకువజామునే విశ్వకర్మ భగవాన్, గాయత్రి మాతకు పంచామృతాభిషేకం గావించి ప్రత్యేక పుష్పాలతో అలకరించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.సంపత్, కే.ఆదినారాయణ, నాయకులు హరిప్రసాద్ ఆచారి, శ్రీనివాస ఆచారి, ఊరుకుంద, సర్వేశ్వర, వేణుగోపాల్, విశ్వ హిందూ పరిషత్ నాయకులు ప్రతాప్‌గురూజీ, హెచ్ఎం కార్యా, వలిపి ప్రభాకర్, కసాపురం రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే పాత గుంతకల్లులోని బీరప్పగుడి సర్కిల్‌లో పట్టణ భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

ఇసుక డంపుల సీజ్



పెద్దయక్కలూరు ఎస్సీ కాలనీలో ఇసుక డంపును సీజ్ చేస్తున్న ఎస్ఐ గౌసబాషా, రెవిన్యూ సిబ్బంది

పెద్దపప్పూరు: మండలంలోని పెద్దయక్కలూరు, గార్లదిన్నె, బొందలదిన్నె గ్రామ సమీపాల్లో పెన్నానది నుంచి అక్రమంగా తరలించిన ఇసుకను డంపింగ్ చేసి ఇతర ప్రాంతాలకు ఇసుకాసురులు తరలిస్తున్నారన్న విషయం తెలుసుకున్న ఎస్ఐ గౌస్‌బాషా, రెవెన్యూ సిబ్బంది మంగళవారం దాడులు చేశారు. ఆయా ప్రదేశాల్లోని ఇసుక డంపులను సీజ్ చేయడంతో పాటు డంపు చేసిన వారి వివరాల కోసం దర్యాప్తు చేపట్టారు. మండల వ్యాప్తంగా పెన్నానది నుంచి ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నట్లు తమ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గార్లదిన్నె: మండల కేంద్రం గార్లదిన్నెలో మంగళవారం అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు సీఐ కౌలుట్లయ్య తెలిపారు. సీఐ మాట్లాడుతూ కల్లూరు, శింగనమల మండలం కల్లుమడికి చెందిన వ్యక్తులు పెన్నానది నుంచి ఇసుక తరలిస్తుండగా రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేశామన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

యాడికి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఈరన్న పట్టుకొని తెలిపారు. మంగళవారం సాయంత్రం పెద్దపప్పూరు మండలం పెద్ద యక్కలూరు గ్రామానికి చెందిన కార్తీ చిన్న సుబ్బయ్య కుమారుడు ఆదినారాయణ పెన్నానది నుంచి ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండటంతో రాయలచెరువు గ్రామం వద్ద సీజ్ చేశాన్నారు. డ్రైవర్ ఆదినారాయణ, ట్రాక్టర్ ఓనర్ బచ్చల అమర్నాథరెడ్డిపై కేసు నమోదు చేశామన్నారు.

పొలాల్లో స్టార్టర్ల చోరీ

పామిడి: పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డు, పీ కొత్తపల్లి రోడ్డు వద్ద పొలాల్లో ముగ్గురు రైతులకు సంబంధించి ఏడు స్టార్టర్లను సోమవారం అర్ధరాత్రి అగంతులు చోరీ చేశారు. పామిడికి చెందిన రైతులు లక్ష్మీనారాయణరెడ్డి, సింగరప్ప, కుళ్లాయప్ప పొలాల్లో స్టార్టర్ పెట్టెలతో పాటు వైరును చోరీ చేశారు. ఈ మేరకు బాధిత రైతులు మంగళవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ



ఎస్ఐ రాంప్రసాద్

యల్లనూరు: యల్లనూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా రాం ప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎమ్మిగనూరు, రాయదుర్గం, తిరుపతిలో పని చేశారు. వీఆర్‌లో ఉంటూ యల్లనూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

సమస్యలు తెలుసుకునేందుకు 'పల్లె నిద్ర'

గుంతకల్లు రూరల్: ప్రజలు, రైతుల సమస్యలు తెలుసుకునేందుకు గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి రాము అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ శాఖలను బలోపేతం చేస్తామన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు త్వరలోనే పల్లెనిద్ర కార్యక్రమం చేపడతామన్నారు. అనంతరం ఇటీవల మృతిచెందిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాంఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మోదీ జన్మదిన వేడుకలు

గుంతకల్లు/తాడిపత్రి అర్బన్: గుంతకల్లులో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు రమేష్, అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే తాడిపత్రిలోని బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయంలో బీజేపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్లడ్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ వేడుకల్లో పాల్గొన్నారు. బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై.హరీష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సింగిరి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు సంజీవరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రంగనాథ్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

యువకుడి మృతి

తాడిపత్రి రూరల్: పట్టణ సమీపంలోని కొత్త బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాధిక్ (25) చికిత్స పొందుతూ మృతి చెందాడని మంగళవారం అప్‌గ్రేడ్ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాహనం ఢీ కొనడంతో ఆయన గాయపడ్డారన్నారు. అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సాధిక్ మృతి చెందాడన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

గుంతకల్లు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మీటింగ్ హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన 2.0 అర్బన్ పీఎంఏవై పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీసీ అబ్దుల్‌సత్తార్, టీపీఆర్ఓ మోహన్, సీఎంఎం భవానీ, సీఎంలు తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

తాడిపత్రి అర్బన్: విజయవాడ వరద బాధితుల కోసం రోటరీ క్లబ్ సభ్యులు మంగళవారం పట్టణంలో విరాళాలు సేకరించారు. సుమారు లక్ష రూపాయాలు వసూలైందని క్లబ్ అధ్యక్షుడు పి.వి.సుబ్రమణ్యం తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రఫీ, రోటరీ సభ్యులు సంజన్న, బాలసుబ్రమణ్యం, అనీల్‌కుమార్, అబ్దుల్ రహీం, గిరి, ఇతర సభ్యులు, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ పంపిణీ



గుంతకల్లు మండలం నరసాపురంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందు వేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందును పంపిణీ చేశారు. ఈసందర్భంగా రక్తహీనత, హ్యాండ్‌వాష్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

యాడికి: యాడికి పీహెచ్‌సీ పరిధిలోని 7,110 మంది పిల్లలకు గానూ 6,930 మంది, రాయలచెరువు పీహెచ్‌సీ పరిధిలోని 6930 మంది పిల్లలకు గానూ 4,815 మందికి మంగళవారం ఆల్బెండజోల్ వేశామని వైద్యాధికారులు శ్రీరామ్ కుమార్, పరమేశ్వర్, అప్పయ్య, దేవరాజన్ తెలిపారు. మిగిలిన పిల్లలకు ఈ నెల 25న మాత్రలు వేస్తామన్నారు. కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండలలంలోని రామకోటి ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ శర్మాస్‌వలి, ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మీకుమారి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణకోసం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నాగేశ్వరయ్య, సూపర్‌వైజర్ గాయత్రి, హెచ్‌ఎంలు గురుకుమార్, భరణి, ఏఎన్ఎం లక్ష్మి, మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ అరుణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలోని మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు డాక్టర్ యుగంధర్ ఆల్‌బెండజోల్ మాత్రలను మింగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీరామ్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.